శ్రీనాధుడు

# శృంగారనైషధం



శ్రీనాథకవి

# శృంగార నైషధం

# శృంగార నైషధం

వచన రచన :

పోలవరపు శ్రీహరిరావు

---


జయంతి పబ్లికేషన్స్

కారల్‌మార్క్స్ రోడ్, విజయవాడ - 520 002.

# SRUNGAARA NYSHADHAM

By :

**P. SRI HARI RAO**

**JAYANTHI PUBLICATIONS**
KARL MARX ROAD
VIJAYAWADA - 520 002.
Ph : **0866-2577828**
Mobile : **8978261496**

Ó **PUBLISHER**

Edition :

**December - 2011**

PRICE : ₹ **45-00**

DTP :
**SRI SRINIVASA GRAPHICS**
VIJAYAWADA - 521 108.
Ph : 9440397989

Printers :

# శృంగార నైషధము

శ్రీకరమైన నిషధరాజ్యాన్ని వీరసేనుడనే రాజు పరిపాలిస్తున్న కాలం అది.

ఆ నిషధదేశపు యువరాజు నలుడు. శుక్లపక్షపు చంద్రునివలె అనుదిన ప్రవర్థమానుడయిన నలుడు యువరాజుగా పట్టాభిషిక్తుడయ్యేనాటికే అతని కీర్తి దశదిశలా వ్యాపించింది.

అతని కీర్తి వేసంగిలో సూర్యకాంతి పట్టిన గొడుగుకంటె కాంతి వంతంగా భాసించింది. అతని ప్రవర్తన ప్రపంచ మంతటిలోనూ గల కల్మషాలనన్నింటినీ కడిగివేసేటంత పవిత్ర జలధిలా ఉండేది.

నలుడు తన భుజబలంతో పదునెనిమిది ద్వీపాలనూ జయించాడు. సకల విద్యలూ, సమస్త కళలూ అతని జిహ్వాగ్రాన నర్తిస్తూండేవి. నిగమాది విద్యలన్నీ దీక్షతో అధ్యయనం చేయడమేగాక, వాటి బోధనలను శిరసావహించి ఆచరించుతూ – సకల విద్యాసారానికి వన్నెదెచ్చేవాడు.

అతడు పరమేశ్వరుని అవతారమని ప్రజలు విశ్వసించేవారు. అందువల్లనే అతనిలో అష్టదిక్పాలుర ఉత్తమ లక్షణాలన్నీ పాదుకొన్నాయి. అయితే... కామసంచార గుణాన్ని జయించే శాస్త్ర విద్యా పారంగతుడు కావడం వల్ల నలుడు అష్టదిక్పాలుర కంటె దొడ్డవాడుగ, ఆ శాస్త్ర విద్యా త్రినేత్రుడుగ పరిగణింపబడేవాడు.

నలుడు తన ఏలుబడిలోని ప్రాంతాలన్నింటినీ వేయి కనులతో పర్యవేక్షిస్తూ, ఎక్కడా ఎవరికీ ఈతిబాధలు సోకకుండా చూస్తుండేవాడు.

అందువల్లనే అతని సామ్రాజ్యంలో దుఃఖాశ్రువులకు చోటు లేకుండా పోయింది. అయితే – అతని శత్రురాజుల రాణువల రాణుల కనులనుంచి మాత్రం అధిక వర్షాలు కురిసేవట!

అతడు రాజనీతి చమత్కృతితో మిత్రులను ఆకర్షించినట్లే, బలపరాక్రమాలతో శత్రువులను గూడ సమ్మోహింప జేసేవాడు. ఈ కారణం వల్లనే శత్రురాజులు క్రమంగా తమ శత్రుభావాన్ని మరచి నలుని గుణ గణాధిక్యతలను మెచ్చుకుంటూ దగ్గరి చుట్టాలుగా మారుతూండేవారట!

నలుడు యౌవనారంభ కాలానికే తన జుత్తుముడిలో యిమిడిన వెంట్రుకల సంఖ్యకు మించినన్ని విజయాలు పొంది, దశదిశల గల యేనుగులన్నింటి మోములమీదా జయశాసన ఫలకాలు కట్టించాడు.

కృతయుగంలో అధర్మానికీ తపశ్శక్తికీ మధ్య నిరంతరం సంఘర్షణ జరుగుతున్నందు వల్ల భూమి ఒంటికాలి చిటికెన వ్రేలిపై నిలబడి ఉండవలసి వచ్చేదట. కాని, నలుని పాలనాకాలంలో ధర్మదేవత నాలుగు పాదాలతో నడయాడుతున్నందున ఏ ఒక్కరూ తపస్సు చేయవలసిన అవసరమే లేకుండా పోయిందట!

బ్రహ్మ కొందరి మొహాలమీద 'ఇతడు దరిద్రుడు' అని వ్రాస్తాడు. అలాంటివారు నలుని వద్దకు వచ్చి చేయి చాస్తే అతడు బ్రహ్మవ్రాతకు పొల్లు వాటిల్లకుండా "ఇతడు దరిద్రమున దరిద్రుడు" అని నిరూపించేవాడట! అయితే – అతని దాతృత్వానికి రెండు కళంకాలున్నాయి. యాచించి వచ్చిన వారికి వెండికొండనే పంచి "తీసుకోండి" అనలేదు, సముద్రాలన్నింటినీ దానధారలుగా పోయలేదు. నల్లని పొడవాటి జుత్తును రెండు పాయలుగా తీసి భద్రంగా ముడి చుట్టుకున్న చందంగా వుండేవి ఈ రెండు కళంకాలున్నూ.

"ప్రపంచమంతటికీ నలుని కీర్తి, ప్రతాపాలు వెలుగునిస్తూండగా ఈ చంద్రుడూ, సూర్యుడూ ఎందుకులె"మ్మను కునేవాడట సృష్టికర్త. అలా అనుకున్నప్పుడే విధాత చంద్ర సూర్యుల్ని "కొంచెం తగ్గిపోయాయేమో! మరమ్మత్తు చేయాలేమో" నన్నట్టు ఆకాశం నుంచి తన వద్దకు రప్పించుకునేవాట్ట!

నలుని శరీరం కమ్మెచ్చు తీసిన ఉక్కులా ఉండేది. అతడు పొడగరి, దీర్ఘబాహుడు. ఆ చేతులు లోహపు సింహద్వార కవాటాల్ని ఒక్క గుద్దుతో బదాబదలు చేయగలంతటివి. అతని విశాల వక్షస్థలం అంతకంటె దృఢంగా ఉండేది. నలుని ప్రత్యంగమూ సౌందర్యవంతమే! అయితే పూర్ణ చంద్రునిలో కూడా కళంకాన్ని సృష్టించిన విధాత నలుని మోముమీద రోమాలను దిద్దాడు. ఆ జుత్తు నిగనిగలాడుతూ అతని అందాన్ని ఇనుమడింప చేసింది. యువతీలోకం అతన్ని "అపర మన్మథుడే" అనేవారు.

నలుని మోమునకు పూర్ణచంద్రుడు కూడా లొజ్జే! అతని వ్రేళ్ళు లేత మొలకలకంటె సుకుమారంగా ఉండేవి. ఎర్ర తామరపూల కాంతి అతని మేని ఛాయయందు దిగదుడుపే. లోహ, వజ్ర సన్నిభమైన శరీరం వెన్న, మీగడల కంటె లలిత లలితంగా కూడా మలచుకొన్నది నలుని రూపురేఖలలో.

అటువంటి నలుని గురించి ప్రతి స్త్రీ కలలు గనేది. మాటి మాటికి అతని పేరును తలచేది. భర్తలో ఆ నలుని రూపాన్ని ఊహించుకుని, ఆ తమకంతోనే పతి కౌగిలి కొరకు పరవశించని స్త్రీ లేదట!

ఆ నలుని రూపురేఖా విలాసాలు మన్మథునే జయించగలవని చూచినవారు; విన్నవారు కూడా పరవశించేవారు. స్వర్గంలోని దేవకాంతలు, నరకంలోని స్త్రీలు, పాతాళ లోకంలోని నాగినులు కూడా నలుని తలచుకొని ప్రణయభావంతో వివశులయ్యేవారు.

ఆ రాకుమారుని సుందరాకారాన్ని ప్రతిక్షణమూ రెప్పలల్లార్చకుండా చూస్తూ, మనసుల్ని కూడా అతని మీదనే లగ్నం చేసి కాలం గడపటం అలవాటయిపోయింది. ఆ అలవాటు వల్లనే వారికి “అనిమేషలు” (కనురెప్పలు మూయనివారు) అనే పేరు వచ్చిందేమో! స్త్రీ జనం “అతన్ని చూచినవే కళ్ళు. అతని గురించి విన్నవే చెవులు. లేకపోతే ఈ జ్ఞానేంద్రియాలు నిరర్థకం” అనుకునేవారు.

పగలు రేయి, జాగృత నిద్రావస్థలలో గూడ ప్రతి క్షణమూ నలుని గురించే యోచించే ఆనాటి స్త్రీలకు ఏ విధంగానైనా సరే అతని తలంపు దూరం కారాదనే కోరిక ఈరికలెత్తేది. పడకగదుల గోడలమీద నలుని ప్రతిరూపాన్ని చిత్రించుకునేవారు. ఆ చిత్రాన్ని చూస్తూ తమ కన్యత్వ గౌరవం భంగపడేట్టు ప్రణయభావాలు పెంచుకునేవారు. అంటి సుందరాకారునికి తాము తగుదురో లేదోనని అనుమానగ్రస్తులయ్యేవారు. ఆ అనుమానంతో అద్దాలు చేతబట్టి తమ ప్రతిబింబాలను చూచుకునేవారు.

ఆ విధంగా అద్దాలలో తమ ప్రతిబింబాలను చూచుకుంటూ, గోడల మీది నలచిత్రాల్ని చూస్తూ సంశయాత్మలతో ఆ యా కన్యలు విడిచే నిట్టూర్పు గాడ్పులకు ఆ యా అద్దాలు మసకబారి పోతూండేవి. అయితే – విదర్భరాజగు భీమసేనుని పుత్రి దమయంతి చేతి అద్దానికి మాత్రం అలాంటి దుర్గతి పట్టలేదు.

## దమయంతీ హృదయము

గుణ గణ రూప రేఖా లావణ్య విలాసములందు ఈడు జోడైన వారిపై దండెత్తడమే జీవితంగా పెట్టుకున్న మన్మథుడు – నలునిపై మరులుగొన్న దమయంతి హృదయాన్ని అనువుగా చేసుకుని, చెఱకు వింటితో పుష్ప శరాలను గురిపెట్టి కురియించసాగాడు.

దమయంతి అప్పుడప్పుడూ నలుని గురించి ఎంతో వింది. విన్న విశేషాల కారణంగానే అతన్ని మనసా వరించి, మనసులో నిలుపుకుంది. ఆ అనురాగం రోజురోజుకు పెరుగుతూంది. మనసంతా అతని తలంపులతోనే నిండి, అతనికే అంకితం అయిపోయింది.

విదర్భాధీశుని కొలువుకు యెందరెందరో కవి పండిత వందిమాగధ యాత్రికులు వస్తూండేవారు. వచ్చి భీమసేనునాజ్ఞపై దేశ దేశాల వార్తా విశేషాలు వివరించేవారు. అలాంటి సందర్భాలలో అగంతకులు వివిధ రాకుమారుల శక్తి సామర్థ్యాలను, రూపురేఖా విశేషాలను అభివర్ణించేవారు. ఎడనెడ నిషధ రాకుమారుడైన నలుని గురించి విన్నప్పుడు దమయంతి శరీరం జలదరించి, రోమాంచలాలు నిగిడేవి; స్థనద్వయం ఉప్పొంగి తమ పై వస్త్రాన్ని పిటపిట లాడించేవి.

నలుని కలుసుకుని ప్రణయలీలలో తలమున్కలు కావాలని నిరీక్షిస్తున్న దమయంతికి హేమంతకాలపు పగళ్ళు కూడా యుగాలంత దీర్ఘంగా తోస్తున్నాయి; పైగా వేసంగి కాలపు పగళ్ళవలె తాపాన్ని పుట్టిస్తున్నాయి.

దమయంతి చెలులతోగూడి మన్మథునికి అభిషేకాలు చేయసాగింది. నలునిపేరు యే కొంచెం వినిపించినా శరీరమంతా చెవులే అయినట్టు ఆసక్తితో వినేది. నిషధదేశం నుంచి యాత్రార్థం వచ్చే బ్రాహ్మణోత్తములకు స్వయంగా అతిథి మర్యాదలు జరిపి పూజించేది. వారిని తన మనోహరుని గురించి కుశలప్రశ్నలడగాలని ఉవ్విళ్ళూరుతూనే సిగ్గుతో మిన్న కుండేది.

ప్రతిక్షణమూ ప్రియుని ధ్యాసతోనే గడుపుతూ ఉండడం వల్ల వీణను సారించేసరికి నలుని కీర్తించే పాటే జాలువారేది. ఉత్తమ చిత్రకారులచేత తన

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1854**

* * *